AP 4PG 31 07 2025 THURSDAY qxp_Layout 1 31-07-2025 06:22 AM Page 3



# గ్లోబల్ ఎన్.ఆర్.ఐలు జగనన్న నాయకత్వానికి అండగా.. ప్రవాసాంధ్రుల మద్దతుతో బలోపేతం అవుతున్న వైఎస్ఆర్సిపి..

శింగనమల, జూలై 30 (అనంత ప్రభ)
తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి ప్రవాస భారతీయుల నేతలు, ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయంతో కలిశారు.

ప్రవాసాంధ్రుల మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్లోబల్ స్థాయిలో బలాన్ని ఇస్తోందని, పార్టీ పునర్నిర్మాణంలో ప్రవాసాంధ్రుల పాత్ర చాలా కీలకమని జగనన్న పేర్కొన్నారు. ప్రవాస నాయకులు తమ అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డికి వెల్లడించారు. ప్రజాపాలనను మళ్లీ రాష్ట్రానికి తీసుకురావాలన్న సంకల్పంతో ఈ నేతలు తమ అభిప్రాయాలు, ఆలోచనలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి, పాల్గొన్న ప్రవాస నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సుబ్బారామిరెడ్డి %-% డల్లాస్, యు.ఎస్.ఏ, మధు శ్రీధర్ - యునైటెడ్ కింగ్డమ్, చాళుక్య రెడ్డి - యునైటెడ్ కింగ్డమ్, హుస్సేన్ - యునైటెడ్ కింగ్డమ్, గుణశేఖర్ - కెనడా, అభిలాష్ - కెనడా, రమేష్ పనాటి - న్యూజిలాండ్, ప్రసన్నకుమార్ రెడ్డి - ఆస్ట్రేలియా, ఇలియాస్ - గల్ఫ్ కన్వీనర్, సయ్యద్ అక్రం - దుబాయ్, గుడురు కోటేశ్వర రెడ్డి -%దుబాయ్, షేక్ అబ్దుల్లా - దుబాయ్, అరుణ్ చక్రవర్తి - దుబాయ్, చిన్న నాగముని గుండ్లూరు - దుబాయ్ , షా హుస్సేన్ - కువైట్ పాల్గొన్నారు

# ఏపి రైతుసంఘముఅధ్వర్యములో రైతాంగసమస్యలపైన కల్లూరు స్టేట్ బ్యాంక్ మేనేజరు అంజిబాబు వినతిపత్రము

శింగనమల, జూలై 30 (అనంత ప్రభ)
జిల్లారైతుసంఘముఅధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,
బ్యాంకులపరిదియందు చాలామంది రైతులు ,కౌలురైతులు,పేదలబ్దిదారులు ఉన్నారు మరి ముఖ్యంగా గత 5,6 సంవత్సరాలుగా వర్షాలు లేక చాలామంది రైతులు,కౌలు పంటలు సాగు చేసి నష్టపోవడం జరుగుతున్నది కావున , తల్లికివంధనము,విద్యార్థుల పీజురీయింబర్స్ ,ఉపాదీహామీ శ్రామికుల కూలి నగదును పాతబకాయుల పేరుతో బ్యాంకులబదీలిప్రక్రియఅపాలి,వన్ టైమ్ సెటిల్ మెంట్ చేసినరైతులకు తక్షణమే స్కేలుఅప్ ఫైనాన్స్ ప్రకారము రైతులకుఋణాలు అందించాలి, బంగారు ఋణాలు వడ్డిమాత్రముకట్టించుకోని రెన్యూవల్ చేయాలి,చాలామంది పేద రైతులు చేతివృత్తుల



వారు ఉన్నారు వారిజీవన భృతికోసము ప్రత్యామ్నాయంగాబ్యాంకునుండి పాడి పశువులు, గొర్రెలకు మేకలకు ,రుణాలు ,ఇచ్చిఅదుకోవాలిఎందుకనగా పంట గిట్టుబాటు ధరలు లేక పంటలు సరిగా పడక ఇబ్బందులు పడుతున్నందున కనీసం బ్యాంకుల ద్వారానైనా అర్హులందరికీ రుణాలు మంజూరు చేయాలి వారి జీవన పరిస్థితులు మెండుగా ఉంటాయి కావున ఒకప్రక్క ప్రయివేట్ ఫైనాన్స్ వడ్డీవ్యాపారుల దగ్గర కంతులుకట్టలేక వారివేదింపులువల్ల జీవితాలు బుగ్గిపాలయ్యాయి వీటిని దృష్టిలో పెట్టుకొనిపాడిపశువులకు షెడ్లనిర్మాణాలకు,పశుపోషకాలకు చేతివృత్తులవారికిఅన్నివర్గాల వారికి విరివిగా ఋణాలు పిఎంజీబీ ద్వారా విరివిగా లబ్దిదారులకుఅందించాలి, ఎటువంటి పూచీకత్తులేకుండా 10లక్షలవరకు అన్నిరకాలఋణాలుఅందించాలని ప్రతి బ్యాంకు ఖాతాదారునికి ఇన్సూరెన్స్ కవరేజ్ కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గారిదిన్నె సిపిఐ మండల కార్యదర్శి రాముడు ,సీపీఐమండల సహాయ కార్యదర్శి రామకృష్ణరైతుసంఘమునాయకులు,నల్లప్ప,శంకర,నారాయణస్వామి,ముత్యాలు,సురేష్ ,అదెన్న రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు

# బిజెపి సమావేశానికి భారీగా తరలి వెళ్లిన కూడేరు భాజపా నాయకులు


కూడేరు, జూలై 30 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం లలితకళ పరిషత్,యందు భారతీ- య జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ భాజాప సారథి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడంతో, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అదశాల మేరకు బుధవారం భారీగా మండల వ్యాప్తంగా భాజపా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు శివరంపేట ఆంజనేయులు,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కె మలోబులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు,కొర్రకోడు వాల్మీకి గోపాల్, కొర్ర కోడు రామాంజనేయులు, వీరా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 14 గ్రామపంచాయతీల్లో నుండి దాదాపు వందల సంఖ్యలలో భారీ వాహనాలలో సారథి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బయలుదేరిన ముఖ్య నాయకులు అంతర గంగా



రామాంజనేయులు, విశ్వనాథ, రాము, బిజెపి మండల ఉపాధ్యక్షుడు బొంబాయ ఓబులేష్, మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చిన్న నాగేంద్ర, అరకూరు గంగన్న,గడ్డం రామాంజనేయులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల కార్యకర్తలను నాయకులను రాష్ట్ర నూతన భారతీ- య జనతా పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ మాధవను నాయకులందరికీ పరిచయం చేయించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయి నుండి ప్రతిష్ట చేయవలెనని రాష్ట్ర అధ్యక్షులు వారు కార్యకర్తలకు సూచించారు

# గుంతకల్ నుండి ఉరవకొండ మీదుగా తుంకూరు రైల్వే మార్గం నిర్మించాలి

ఉరవకొండ , జూలై 30 (అనంత ప్రభ)
ఆంధ్ర కర్ణాటక సరిహద్దులోని పూర్తిగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయగల గుంతకల్ నుంచి ఉరవకొండ మీదుగా తుంకూరు రైల్వే నిర్మాణ మార్గం ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్, మాధవ్ కు వినతి పత్రం అందజేశారు. గతంలో సిఫారసుంది అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లా నందు రైల్వే డివిజన్ కేంద్రమైన గుంతకల్ నుంచి ఉరవకొండ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు కలుపుతూ ఈ రైల్వే మార్గం ఉరవకొండ కళ్యాణ్ దుర్గం మడకశిర మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని మధుగిరి కొరటగిరి పావుగడ ప్రాంతాలను కలుపుతూ బ్రాడ్ గేజ్ రైల్వే మార్గం నిర్మించుటకై గతంలోనే అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం 1933వ సంవత్సరం ప్రతిపాదన చేసినది రైల్వే మార్గం సంబంధించిన ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు రైల్వే మార్గం ఆంధ్ర కర్ణాటక రెండు రాష్ట్రాల్లోని కొన్ని వందల గ్రామాలు లబ్ధి పొందే అవకాశం తో



పాటు వేలాదిమంది ప్రజలకు మరియు రైతులకు వ్యాపారస్తులకు అలాగే చదువుకునే విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి కొరకు పుట్టకూడదు వెళుతున్న గిరిజన కూలీలకు మరియు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎంతో సౌకర్యంతో పాటు ఈ రెండు రాష్ట్రాల ఆంధ్ర కర్ణాటక రైల్వే మార్గం ద్వారా అనంతపురం జిల్లాలో వందలాది గ్రామాలు లబ్ధి పొందే ప్రా- జెక్టును వెంటనే చేపట్టి వేలాదిమంది ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం రైల్వే మార్గం నిర్మించి అభివృద్ధికి పాటుపడాలని అదేవిధంగా మార్గం గతంలో 2001 సంవత్సరంలో మరియు 2018 సంవత్సరంలో ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి అలాగే కేంద్ర రైల్వే మంత్రివర్యులు దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగినది ఇప్పటికైనా మన అనంతపురం జిల్లా పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర కర్ణాటక రాష్ట్రం సరిహద్దులు అనుకూలంగా ఉన్నాయి రైల్వేమార్గమును చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, నూతనంగా ఎన్నికైన బిజెపి ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు, అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా, అనంతపురం నగరంలో లలిత్ కళాపరిషత్ లో బిజెపి నాయకుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, ఈ రైల్వే మార్గం నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి, దృష్టి తీసుకెళ్లి రైలు మార్గం నిర్మించాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లాలెప్ప, బిజెపి సీనియర్ నాయకులు వీరాంజనేయులు, బిజెపి సీనియర్ నాయకులు,దాసరి రామ్మూర్తి,, సుగాలి గోపాల్ నాయక్, ఆశావాది రవికుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం


శింగనమల, జూలై 30 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం జూనియర్ కళాశాలలో గంజాయి మరియు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు
ఈ సందర్భంగా శింగనమల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు చట్టపరమైన ప్రభావాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరణ ఇవ్వబడింది. ఎన్డి పిఎస్ చట్టంలోని ముఖ్య అంశాలు, శిక్షలు మరియు యువతలో మత్తుకు వ్యతిరేకంగా చైతన్యాన్ని పెంపొందించే దిశగా మార్గదర్శనం అందించారు అలాగే ఈ కార్యక్రమంలో శక్తి యాప్ ఉపయోగం గురించి మహిళల భద్రత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గురించి కూడా వివరంగా తెలియజేయబడింది. అత్యవసర పరిస్థితులలో మహిళలు ఈ యాప్ను ఎలా ఉపయోగించాలో, పోలీస్ స్పందన ఎలా ఉంటుందో విద్యార్థులకు ప్రాక్టికల్ డెమోతో సూచించారు మహిళలపై జరుగుతున్న నేరాలు వాటిని నివారించడంలో శక్తి యాప్ పాత్ర గురించి జిల్లా ఈగల్ సెల్ ఎస్సై బి హనుమంత్ అవగాహన




కల్పించడమైంది.
విద్యార్థులందరూ కూడా ఎలాంటి ప్రలోభాలకు లోనూ కాకుండా నిబద్ధత క్రమశిక్షణమైన జీవితాన్ని అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి కవిత సూచించారూ. కే సతీష్ కే ఎలిజిబెత్ జీడీకే సుప్రియ జి . చంద్రశేఖర్ జి.చాంద్ బాషా కె.గౌసియా భాను మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి కూడా తెలియజేసి మాదకద్రవ్యాల సమాచారం ప్రజల నుంచి స్వీకరించే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నా ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడమైంది.బి . హనుమంతు
ఈగల్ సెల్ ఇన్ఛార్జ్, అనంతపురం జిల్లా

# నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..!

రాప్తాడు, జూలై 30 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం లొ ఈరోజు తోపుదుర్తి ప్రకాశరెడ్డి గత రెండు నెలలక్రితం హత్య గురి అయినా నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు..
అధైర్య పడకండి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, మీ కుటుంబానికి ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా ఇచ్చారు..
రాప్తాడు మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చిగిచేర్ల ముత్యాలమ్మ, చిగిచెర్ల నారాయణరెడ్డి దంపతులను టిడిపి నాయకులు గంగలకుంట గ్రామ పొలంలో భూ తగాదా విషయంపై గత మే నెల 17వ తేదీన వారి పొలంలోనే వారిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన విషయం విధితమే. అప్పట్లో కుటుంబ సభ్యులను తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. బుధవారం ఆయన రాప్తాడు లో నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోజు వారి పొలంలో జరిగిన ఘటన గురించి మృతుడు నారాయ- ణరెడ్డి కుమారుడు ప్రదీప్ కుమార్ రెడ్డి ద్వారా తెలుసుకున్నారు. దీంతో ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా పొలంలోనే మా అమ్మా, నాన్నను



అత్యంత కిరాతకంగా టిడిపి నాయకులు హత్య చేశారని వాపోయాడు.
మాకు ఎవరు లేరని మాకు మీరే న్యాయం చేయాలని కోరారు. స్పందించిన తోదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, వై- యస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడు. తప్పకుండా మీకు న్యాయం జరిగేంత వరకు చట్టమైన పోరాటం చేస్తానని హామీ ఇచ్చాడు. అదేవిధంగా నారాయణరెడ్డి కుటుంబానికి అండగా ఉండాలని స్థానిక మండల వైఎస్ఆర్సిపి నాయకులకు సూచించాడు.
అనంతరం మండలంలోని మరూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నా, మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయ కర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తెలిపారు

# రాప్తాడు విస్తృతస్థాయి సమావేశానికి కదం తొక్కిన వైఎస్ఆర్ సీపీ శ్రేణులు

ఐదవ పేజి తరువాయి

పాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు మహిళలకు జమ చేయలేదని అదేవిధంగా మహిళలకు ఇచ్చిన హామీని ఉచిత బస్సు సౌకర్యం ఇంతవరకు కల్పించకుండా మోసం చేస్తున్నారని ఇలా అన్ని అబద్ధపు మాటల చెబుతూ తిరుగుతున్నారే..తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇలా ప్రతిసారి చెప్పిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమని అందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" పై ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,నియోజకవర్గ,జిల్లా,రాష్ట్రస్థాయి కమిటీలలో నియమింపబడిన వారి పేర్లను పంపించడం జరిగింది. మిగతా స్థాయి గ్రామీణ సాయి నియామక పత్రాలు కూడా త్వరలోనే పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన అన్నారు. అదేవిధంగా కూటమి కోసం ఏర్పడిన తర్వాత రెడ్ బుక్ పాలనా అంటూ కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ వైఎస్ఆర్ పార్టీ నాయకులను ప్రజా ప్రతినిధులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్భదిస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తు దుశ్చర్యకు పాల్పడుతున్నారని కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే రాప్తాడు నియోజకవర్గంలో కమిషన్ల కోసం హంద్రీనీవా లైనింగ్ పనులు చేపట్టి ప్రజలకు అన్యాయం చేస్తున్నారని రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించిన వారిని రెడ్ బుక్ పేరిట నిర్బంధిస్తూ హత్యలకు, పాల్పడుతూ ప్రజల మానప్రాణాలకు భంగం కలిగే విధంగా వివరిస్తున్నారని రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్యను పోట్టున పెట్టుకున్నారని అది మరవక ముందే ఏడు గుర్రాలు పల్లెలో మైనర్ బాలికపై ఘటన చోటు చేసుకోవడం మరి రాప్తాడు లో భూ కబ్జాలకు అక్రమాలకు పాల్పడుతూన్నారని ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నటువంటి నిరుపేదల భూమిని దౌర్జన్యంగా లాక్కొని ప్రయత్నాలు చేసి పొలంలోపు చొరబడడంతో నిలవరించిన భూ యాజమానులను భార్య భర్తలను హతమార్చడం, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దుర్మార్గంగా వ్యవహరించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇలా తెదేపా అక్రమాలకు పాల్పడుతూ భూములను ఆక్రమించుకోవడం, ఇంటి స్థలాలను ఆక్రమించుకోవడం, ఇళ్లను ఆక్రమించుకోవడం, అక్రమ మైనింగ్ చేయడం, ఇసుక, మట్టి అక్రమ రవాణా చేయడం కర్ణాటక తరలించడం, నాడు సిద్ధిరాంపురంలో బాల పోతున్న మీద దౌర్జన్యం జరిగింది. లింగమయ్య ని హతమార్చడం, మాజీ జడ్జ్ కిష్టప్ప మీద దౌర్జన్యం పాల్పడం, మరి వీళ్ళందరికీ అండగా నిలబడి ఎస్సీ నాయకుడు ముత్యాలు బోర్లు కరెంటు మోటర్లు శీనా చెట్లని నరికి బాయి గుంతలోకి వేసి ఆయన భూమిని ఆక్రమించుకున్నారు. అదేవిధంగా దూదేకుల వారి భూమిని ఆక్రమించుకోవడం, అక్రమంగా మట్టి తరలించి సొమ్ము చేసుకోవడం, ఇసుక అక్రమంగా అమ్ముకోవడం, పెరురు డ్యాంకు నీళ్లు తీసుకురావాలని చెప్పి రైతు సంఘాలను పేరూరు డ్యామ్ దగ్గరికి తీసుకువెళ్లి రైతు సంఘాలు అడ్డుకోవడం, పరిటాల బిస్కెట్లతో పెరిగి పెద్దయిన కొన్ని కుక్కలు ఉన్నాయి. పెరిగి పెద్దవయ్యాయి. ఆ కుక్కల కూడా పేరు డ్యాం కు నీళ్లు తీసుకురాకుండా అడ్డుకున్నాయి. రైతులు సహకారం, కర్ణాటక రైతులు సహకారంతో రామగిరి రైతుల సహకారంతో జీవో తీసుకుని వచ్చి పేరు డ్యాంకు నీళ్లు తీసుకుని వచ్చాము. మూడు సంవత్సరాల నీళ్లు ఇచ్చినటువంటి మాజీ ముఖ్యమంత్రి పాదాభివందనం చేస్తున్నాము. మరి పరిటాల సునీతమ్మ ..నువ్వు వచ్చి రాగానే పేరూరు డ్యామ్ గేట్లను తొలగించి పక్కకు పెట్టింది నువ్వు కాదా... మరి రాజశేఖర్ రెడ్డి పుణ్యామాని హంద్రీనీవా తీసుకొని వచ్చి రైతులకు నీరును అందిస్తే మరి మనము ఈరోజు రైతులమయ్యాము. మరి పరిటాల సునీతమ్మ వచ్చి రాకనే హంద్రీనీవాకు కాంక్రీట్ బెడ్డింగ్ వేయించింది. మరి ఈ ప్రభుత్వం వచ్చాక మన రాప్తాడు నియోజకవర్గం లో 100 కిలోమీటర్లు ఉన్నటువంటి హంద్రీనీవాకు పరిటాల సునీతమ్మ పుణ్యమా అంటూ కాంక్రీట్ వెడ్డింగ్ వేయడంతో దాదాపు రెండు లక్షల ఎకరాలు భూగర్భ జలాలు తగ్గిపోయి రైతుల నిరాశ్రయులు అయితా ఉన్నారు. స- ునీతమ్మ నీకు రైతు ప్రయోజనాలు పట్టవా... హంద్రీనీవాకు కాంక్రీట్ బెడ్డింగ్ వే- స్తావా.. మరి కమిషన్ లే నీకు ముఖ్యమా.. మరి రైతు ద్రోహిగా మిగిలిపోతావా.. మరి నీ పుణ్యమా అంటూ హంద్రీనీవాకు కాంక్రీట్ వెడ్డింగ్ వేయడం వల్ల దాదాపు 60,70 వేల మంది మంది రైతుల నష్టపోతారు. ఊర్లు వదిలి వెళ్ళిపోతున్నారు స- ునీతమ్మ... మరి రైతులు ఏమైతేనేమి, కాలు ఏమైతేనేమి, పరవాలేదు నీకు కమిషన్లు కావాలా సునీతమ్మ రైతుల ప్రయోజనాలు అవసరం లేదా తల్లి నీకు.... దయచేసి హంద్రీనీవా లైనింగ్ పనులు ఆపి రైతులను ఆదుకోండి లేదంటే రైతు ద్రోహిగా మిగిలిపోతావ్ సునీతమ్మ.... హంద్రీనీవా లైనింగ్ పనులతో రైతులకు జరిగే అన్యాయంపై మేము ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తా ఉంటే మా గొంతు నొక్కి ప్రయత్నాలు చేస్తూ అక్రమ కేసులో మాపైనా బనాఇస్తా ఉన్నారు. లింగమయ్య కూని చేస్తే, ఎంపీటీసీని ఎత్తుకుపోతా ఉంటే ప్రశ్నిస్తే మా పైన కేసులు పెట్టారు. లింగమయ్యను పరామర్శించేకి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తే ప్రజాదరణ కలిగిన నాయకుడుగా రైతుల మీద ప్రేమ అభిమానాలు ఉన్న నాయకుడిగా లింగమయ్యను పరామర్శించడానికి జగన్ వస్తే అభిమానంతో చూడ్డానికి అని రైతులు హెలిప్యాడ్ వద్దకు వెళ్తే భద్రత ను చేపట్టాల్సిన ప్రభుత్వం హెలిప్యాడ్ వద్ద భద్రతను కల్పించకుండా ప్రభుత్వ భద్రత వైఫల్యం కప్పిపుచ్చుకునేందుకే దాదాపుగా 200 మీద మన కార్యకర్తల మీద కేసులు పెట్టారు. దీనిపైన న్యాయపోరాటం చేస్తూనే ఉన్నాం, మా నాయకుడు వస్తే మా పార్టీ అభిమానంతో చూడ్డానికి అని వెళతాం.. మరి మీ ప్రభుత్వానికి ఏమంత బాధ...భద్రతా చర్యలు చేపట్టడంలో మీ ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందారు. అదేవిధంగా ఏడుగుర్రాల పల్లెలో ఒక దళిత మైనర్ బాలిక పైన తెలుగుదేశం 14 మంది నీచ గుండాలు హత్యాచారం చేస్తే ఆ అమ్మాయి అఘాయిత్యానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయాలని వెళ్తా ఉంటే మన పైన మన కార్యకర్తల పైన కేసులు పెట్టారు. మరి మనమంతా మౌనంగా భరించాల్నా... లేక తిరుగుబడాల్నా....మరి మీరు మీ బంధువులు దుర్మార్గాలకు రాప్తాడు ధర్మవరం ప్రాంతాల్లో దోపిడీలకు పాల్పడుతూ ఎవరైనా ఎదిరిస్తే కుట్రలో కుతంత్రాలు కూనీలు చేస్తా ఉన్నారు. మరి మీ దుర్మార్గం పాలనను మీ రెడ్ బుక్ పాలను అంతమొందించేంచి మీ పార్టీని బంగాళాఖాతంలో కలిపేకి ప్రజలతో సిద్ధమైతున్నారని మరోసారి గుర్తు చేస్తా ఉన్నా... మరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి ప్రజలు మనలను పొందండి అంతేకానీ ఎల్లకాలము రెడ్ బుక్కు పాలనే నడవదని కూటమిపాలనపై ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, రాప్తాడు నియోజకవర్గం ఎంపీపీలు వరలక్ష్మి, విజయలక్ష్మి, అంజలి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళ అనుబంధ సంఘం అధ్యక్షురాలు , మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలు సర్పంచ్ లు. ఎంపీటీసీ లు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,సభ్యులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు